దివంగతనేత కుటుంబానికి కేంద్రమంత్రి పరామర్శ

శంషాబాద్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బక్క వేణుగోపాల్ కుటుంబ సభ్యులను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. బక్క వేణుగోపాల్ మేనల్లుడు వెంకటరమణ గత వారంలో మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం

తాటికొండ వద్ద జరిగిన రోడ్డు ప్రమా దంలో వెంకటరమణ మృతి చెందారు. దీంతో తీవ్రశోక సంసంద్రంలో ఉన్న బక్క వేణుగోపాల్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. న్యూఢిల్లీనుంచి వచ్చిన ఆయన నేరుగా వారి నివాసానికి వెళ్లి కలిసి సంతాపం వ్యక్తం చేశారు. దుఖంలో ఉన్న వారి కుటుంసభ్యులను ఓదార్చారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు స్వీకరణ
కళాశాల ప్రిన్సిపాల్ కమల

షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త) : రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారంగా షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు గెస్ట్ ఫ్యాకల్టీ కింద అతిథి అధ్యాపకుల నియామకం చేపడుతున్నామని కళాశాల ప్రిన్సిపాల్ కమల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, ఆంగ్లంలో ఖాళీలు ఉన్నాయని, సంబంధింత సబ్జెక్టులలో 55 శాతం ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవచ్చునని ఆమె తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులైతే కనీసం 50శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. నీట్, సెట్, పీహెచ్‌డీ అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, అదేవి ధంగా విద్యాబోధనలో అనుభవం కలిగిన అభ్యర్థులు తమ సర్వీస్ సర్టిఫికెట్లు జతపరచి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 9 వరకు అభ్య ర్థులు దరఖాస్తు చేసుకొని, 10వ తేదిన హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆమె ప్రకటనలో పేర్కొన్నారు.

తుక్కుగూడ రహదారిపై భారీగా చేరిన వరద నీరు

తుక్కుగూడలో భారీ వర్షం

మహేశ్వరం, సెప్టెంబరు 6, ప్రభాతవార్త : తుక్కుగూడలో శుక్రవారం సాయంత్రం వర్షం కురవడంతో ప్రధాన రహదారులన్నీ జలమయంగా మారాయి. దీంతో శ్రీశైలం ప్రధాన రహదారికి ఇరువైపులా భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణీకులు, వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గత నాలుగు, ఐదు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఈ ప్రాంతంలో ప్రధాన రహదారులపై వరద నీరు ప్రవహించడంతో వాహనదారులు పలు ఇక్కట్లకు గురవుతున్నారు. తుక్కుగూడలోని ప్రధాన కూడలి కేంద్రం ఓఆర్ఆర్ బ్రిడ్జితో పాటు బ్రిడ్జి కింది భాగంలో ఉన్న రోడ్డుకి ఇరువైపులా వరదనీరు ప్రవహించడంతో ద్విచక్ర వాహనాలతో పాటు, ఇతర వాహ నాలు వరద నీటిలో చిక్కుకొని ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలంలో ఈ వరద నీరు పలు కాలనీలు, రహదారుల గుండా బ్రిడ్జి కింది భాగంలోకి రావడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ వరదనీటిని దారి మళ్ళించడంలో ఆర్‌అండ్‌బీ అధికారులు గానీ, తుక్కుగూడ మున్సి పల్ అధికారులు గానీ ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రతియేటా వర్షాకాలంలో తుక్కుగూడలోని స్థానిక ప్రజలతో పాటు శ్రీశైలం, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, ఇటు హైదరాబాద్ వైపు వెళ్లే ప్రయాణీ కులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు ఈ విషయంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

జెడ్పీ హైస్కూల్ తనిఖీ చేసిన కలెక్టర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని భవిత కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మిన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల గదులను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి సదుపాయాలు, కల్పిస్తున్న వసతుల గురించి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠశాలు, సబ్జెక్టులు మీకు అర్థమవుతున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఒలంపిక్ టెస్టుకు దరఖాస్తు చేసుకున్నారా అని విద్యార్థులను అడిగారు. ఈ పాఠశాలలో చదివిన స్వాతి, రక్షితలు పదవ తరగతిలో సాధించిన 9.8 శాతం గ్రేడ్ పాయింట్లను ఈసారి ఎంతమంది అధిగమిస్తారని అడిగారు. కష్టపడి చదివితే ఇలాంటి ఉత్తీర్ణతను సాధించడం కష్టమేమీ కాదని, అందుకే బాగా చదవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలను పరిశీలిస్తున్నామని, అందులో భాగంగానే శుక్రవారం శంషాబాద్‌లోని భవిత సెంటర్, మండల పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో

పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ శశాంక

ప్రభుత్వం నుండి అందుతున్న సేవలపైన మరింత నిబద్ధతగా ఉద్యోగులు పని చేయాలని, కావాల్సిన మౌళిక వసతులు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలలో తీసుకురావాల్సిన మార్పులను పరిశీలించడం జరిగిందన్నారు. భవిత సెంటర్‌ను జీఎంఆర్, ఇతర బీమా సంస్థల సహాయంతో కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ సెంటర్‌లో 20 మంది పిల్లలు సేవలు పొందుతున్నారని, ఈ సెంటర్‌ను మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉందని, ఇందుకు సంబంధించిన వివరాలు, అంశాలపై చర్చించినట్లు తెలిపారు. బాలుర పాఠశాల, బాలికల పాఠశాలలు ఉన్నాయని, తీసుకురావాల్సిన మార్పుల గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులు చర్చిస్తామన్నారు. కలెక్టరన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందర్ రావ్, శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్, ఎంఈవో, హెడ్ మాస్టర్ పాల్గొన్నారు.

రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త : రాష్ట్ర పీసీసీ నూతన అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ నియమిస్తూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జేసీ వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర పీసీసీ అధ్యక్షునిగా కొనసాగుతున్న విష యం అందరికీ తెలిసిందే. ఆయన పీసీసీ అధ్యక్షుని హోదాలో రాష్ట్ర శాసన సభకు ఎన్నికలు జరగడం, ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఎంపిక కావడంతో పాటు ఆయన ముఖ్యమంత్రిగా 8 నెలలు పూర్తి అవుతున్న సమ యంలో రాష్ట్రానికి కొత్తగా పీసీసీ అధ్యక్షుని ఎంపిక విషయంలో గత మూడు, నాలుగు మాసాలుగా రాష్ట్ర కాంగ్రెస్‌లో తర్జన భర్జనలు జరుగు తున్న విష యం అందరికీ తెలిసిందే. ఇక రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో ఒకే వ్యక్తికి రెండు జోడు పదవులు ఉండకూడదనే ఉద్దేశంతో స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే పలుసార్లు కొత్త పీసీసీ అధ్యక్షుని ఎంపిక విషయంలో త్వరలో నిర్ణయం తీసుకుంటామని, ఈ విషయంలో ఏఐసీసీ పెద్దలే తగిన సమయంలో రాష్ట్ర అధ్యక్షుని ఎంపిక చేస్తారని ప్రకటిం చినప్పటికీ ఈ అధ్యక్ష ఎంపికలో రాష్ట్రం నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయ కులు పలువురు పోటీ పడినప్పటికీ పీసీసీ అధ్యక్ష పదవి మహేష్ కుమార్ గౌడ్‌నే వరించింది. ఈయనను ఎంపిక చేస్తున్నట్లు శుక్రవారం అధికారికంగా ఏఐసీసీ నాయకులు ప్రకటించడంతో రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేశారు. మహేష్ కుమార్ గౌడ్‌కు జిల్లాలోని మహేశ్వరం, ఇబ్రహింపట్నం, షాద్‌నగర్, చేవెళ్ల, రాజేం ద్రనగర్, ఎల్‌బీనగర్ నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీలు, పట్టణా లకు చెందిన పలువురు పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు మహేష్ కుమార్ గౌడ్‌కు అభినందనలు తెలిపారు.

జీవన్‌దీప్తికి ఘన స్వాగతం పలికిన మండల కాంగ్రెస్ నాయకులు వంగ వెంకట నర్సింహ్మారెడ్డి,పాల్గొన్న తదితరులు

కాంస్య పతకం విజేతకు ఘనస్వాగతం

శామీర్‌పేట, సెప్టెంబరు 6, ప్రభాతవార్త

ప్యారీస్ పారాలింక్స్‌లో పరుగు పందెం పోటీల్లో పాల్గొని కాంస్య పతకం సాధించిన తెలంగాణ అమ్మాయి జవన్‌దీప్తికి శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు వంగ వెంకట నర్సింహ్మారెడ్డితో పాటు పలువురు నాయకులు ఘనంగ స్వాగతం పలికారు. శుక్రవారం శామీర్‌పేట మండలం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వారు వెళ్లి జీవన్‌దీప్తికి ఘనంగ స్వాగతం పలికారు. టి20విభాగంలో 400మీటర్ల పరుగు పందెం 55.82సెకండ్లలో విజేతగా నిలిచి కాంస్య పతకాన్ని జీవన్‌దీప్తి సాధించింది. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రసిడెంట్ టి.శ్రీనివాస్‌రెడ్డి, వి.అంజనరెడ్డి సీనియర్ బాడ్మింటియన్, ప్రేయర్ నేషనల్ ఆవార్డు గ్రహీత, డి.మహేశ్ ఇండియన డిజెబుల్ క్రికెట్ టీమ్‌కెప్టెన్ ఇంటర్‌నేషనల్ వాలీబాల్ క్రీడాకారులు జీవన్‌దీప్తికి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంకు, భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన కుమారి జీవన్‌దీప్తి కృషి ప్రశంసనీయమని అన్నారు. ఆమె విజయానికి కృషి చేసిన ద్రోణ ఆచారి అవార్డు గ్రహీత శ్రీనాగ్‌పూర్ రమేశ్‌కు ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు.

గణేష్, మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలను
పశాంతంగా జరుపుకోవాలి
జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

వికారాబాద్,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: గణేష్, మీలాద్ ఉన్ నబీ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో మీలాద్ ఉన్ నబీ, గణేష్ ఉత్సవాల దృష్ట్యా పలు శాఖల అధికారులు, సంబంధిత కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యతిధిగా హాజరై మాట్లాడారు. వచ్చే మీలాద్ ఉన్ నబీ, వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. మీలాద్ ఉన్ నబీ, గణేశ్ చవితి, నిమజ్జన ఉత్సవాలలో కొందరు ఆకతాయిలు సృష్టించే వధంతులను. అసత్య ప్రచారాలను నమ్మొద్దని పేర్కొన్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. వికారాబాద్ అంటేనే మతసామరస్యతను చాటుతుందని, దానిని అందరు కాపాడుకోవాలన్నారు. మండపాల వద్ద డీజే సౌండ్ లతో ఇతరులను ఇబ్బందులు పెట్టరాదని అన్నారు. నిమజ్జనం రోజున వినాయకులను వరస క్రమంలో తరలించాలని సూచించారు. ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని, వినాయక ఉత్సవాలలో ఎలాంటి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్క వినాయకుని మండపం దగ్గర, మీలాద్ ఉన్నబీ ర్యాలీలో వాలంటీర్లను పెట్టుకొని పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ అప్లికేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ, మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని తెలిపారు. ఈ సమాచారం ద్వారా భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు అధికారులకు సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, కమిటీ సభ్యులు మాధవరెడ్డి, తస్వర్‌అలీ, వికారాబాద్ సీఐ నాగరాజు, విద్యుత్ ఏఈ, ఎక్సైజ్ అధికారులు, వికారాబాద్ పట్టణ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, మీలాద్ ఉన్ నబీ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే పూజిద్దాం
మున్సిపల్ చైర్మన్ నరేందర్

కాలనీ వాసులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న చైర్మన్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 06) : వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలనే ప్రతిష్టించాలని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో కౌన్సిలర్ మాధురి నందకిశోర్ ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖులతో కలిసి కాలనీ వాసులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల్లో కులమతాలకు అతీతంగా ఐక్యమత్యంగా పాల్గొనాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి ప్రతిమలను ఏర్పాటు చేస్తే పర్యావరణనాన్ని కాపాడిన వారవుతామన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక విగ్రహాల దాత మలిపెద్ది శ్రీనివాసులు గుప్త, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ది రాంమోహన్, యంసాని శ్రీనివాస్, గుంత సత్యనారాయణ, రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ గౌడ్ ఎంపిక సరైనదే
షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 6) : తెలంగాణ నాలుగవ టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఎంపిక సరైనదేనని, మహేష్‌గౌడ్ రాజకీయంగా అన్ని విధాల అభివృద్ధిలోకి రావాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభిలాషించారు. నూతన టీపీసీసీ అధ్యక్షుడిగా ఎంపికైన మహేష్ గౌడ్ ఎన్నిక పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారని, టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉందన్నారు.

బిసిలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలి

షాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :

జనాభా ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ ఐక్యవేదిక డిమాండ్ చేసింది. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్‌లో బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో బీసీసేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణయాదవ్, బీసీసంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నర్సింలు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు లింగం, బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ్మలి రవీందర్ తదితర నాయకులతో కలిసి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించేలా ఒత్తిడి తీసుకురావాలని తీర్మాణం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి స్థానిక సంస్థల్లో ఉన్న 23శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ల నుండి 42శాతానికి పెంచాలన్నారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు స్థానిక సంస్థల్లో అన్యాయం జరుగుతుందన్నారు. బీసీలకు రిజర్వేషన్ పెంచాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని బీసీల ఐక్యవేదిక ఏకగ్రీవంగా తీర్మాణం చేసినట్లు తెలిపారు.

మాట్లాడుతున్న బీసీ ఐక్యవేదిక నాయకులు

ఈకార్యక్రమంలో నాయకులు మాసయ్య, గౌడ సంఘం అధ్యక్షులు వెంకటేష్,రజక సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, కేసారం చెన్నయ్య, ఎంపీటీసీ చెన్నయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ మద్దూర్ మల్లేష్, మల్లారెడ్డిగూడ మాజీ సర్పంచ్ జంగయ్య, కమ్మరి శ్రీను, రవి, గౌరీశంకర్, హరిశంకర్, శంకరయ్య, సురేష్ తదితరులు ఉన్నారు.

పోచారంలో అభివృద్ధి పనులు ప్రారంభం



పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి, కౌన్సిలర్లు

దశలవారిగా సమస్యల పరిష్కారం : చైర్మన్

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో దశలవారిగా ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తున్నామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలో శుక్రవారం రూ.67.07 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు చైర్మన్, స్థానిక కౌన్సిలర్లతో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.22.50 లక్షలతో సిమెంట్‌రోడ్డు పనులు, యంనంపేట్‌లో సాధారణ నిధులు రూ.15 లక్షలతో భూగర్భడ్రైనేజీ నిర్మాణం, అన్నోజీగూడ ఎన్‌టిపిసి చౌరస్తా నుంచి రాజీవ్‌గృహకల్పకాలనీ వరకు సాధారణ నిధులు రూ.30 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. మున్సిపల్ పరిధిలో ఏలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చైర్మన్ కొండల్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నానావత్ రెడ్డియానాయక్, కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్, నర్రి ధనలక్ష్మి కాశయ్య, సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వి రవీందర్‌గౌడ్, ఏఈ మహి పాల్, నాయకులు నల్లవెల్లి శేఖర్, బైర అయిలయ్య, కెఎం.రెడ్డి, నానావత్ జితేందర్‌నాయక్, గొంగళ్ల బాలేశ్, ప్రభాకర్, ఉపేందర్, నర్సయ్య, బొక్క బుచ్చిరెడ్డి, పి.చంద్రశేఖర్‌గౌడ్, రాజారమేశ్, జగదీష్, రాజేశ్వర్‌రెడ్డి, అర్జున్ యాదవ్, మురళీ, అశోక్, తిలక్‌నాయక్, రాఘవేందర్, శ్రీధర్‌గౌడ్, మహేం దర్‌నాయక్, వేణుగమాధవృత్యనారాయణ, అనంతరాజ్, చారీ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఏఈఓకు వినతిపత్రాన్ని అందిస్తున్న అన్నారం గ్రామ రైతులు

దెబ్బతిన్న పత్తి పంటలను పరిశీలించాలి

కొడంగల్,సెప్టెంబర్ 6ప్రభాతవార్త

ఇటీవల కురిసిన అకాల వర్షానికి నష్టం వాటిల్లిన పత్తి పంటలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని అన్నారం గ్రామ రైతులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం అన్నారం గ్రామానికి చెందిన రైతులతో కలిసి వచ్చి స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఏఈఓ దేవేందర్‌కు వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తిపంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టం వాటిల్లిందని వారు వాపోయారు.ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయల పెట్టుబడులతో సాగు చేసిన పత్తి పంట భారీ వర్షానికి తీవ్రంగా దెబ్బతిని తీరని నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.దెబ్బతిన్న పత్తి పంటలను వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ ఉపసర్పంచ్ ప్రహ్లాద్‌రెడ్డితో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఈ నెల 9న మేడ్చల్ ఐటిఐలో అప్రెంటిస్ మేళా

మేడ్చల్, సెప్టెంబర్ 6. ప్రభాతవార్త ఃమేడ్చల్ ప్రభుత్వ ఐటిఐలో ఈ నెల 9న అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపల్ హనుమ నాయక్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అప్రెంటిస్ చేయడానికి రాక్‌వెల్, స్పైడర్ ఎలక్ట్రానిక్స్, రాణే ఇంజన్‌వాల్స్, ఫెన్సెటా, సిస్టమ్స్ ఎయిర్స్, ఎంఎల్‌ఆర్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, హెట్రో, బయోలాజికల్ ఈ, స్టానర్డ్‌గ్రూప్స్ తదితర ఎంఎన్‌సి కంపనీలో ఫిట్టర్, టర్నర్, ఎలక్ట్రిషన్, కొప్రా డ్రేడులల్లో నమోదు చేయుటకు అవకాశము ఉందని తెలిపారు. ఈమేళాలో అసక్తిగల అభ్యర్థులు పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మౌళిక సదుపాయాల కోసం నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే

పాఠశాలలో మౌలిక సదుపాయాలకు రూ.లక్ష
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఔదార్యం

షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 06) : ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకు శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన వేతనం నుండి లక్ష రూపాయలను నగదుగా అందించారు. పాఠశాలలో సరిపడా మరుగుదొడ్లు లేవని, ఉన్నవి కూడా మరమ్మతులు చేయాల్సి ఉందని, మొగిలిగిద్ద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి విజక్ కుమార్ ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మొగిలిగిద్ద పాఠశాలకు చేరుకొని నగదు సహాయం చేశారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం
ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :

సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే కాలె యాదయ్య అనారు. శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య చేతుల మీదుగా మొత్తం 34మంది లబ్దిదారులకు రూ. 12లక్షల 45వేల500 సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూ దన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచులు భాజామియాపటేల్, జనార్దన్‌రెడ్డి, నర్సింలు, నాయకులు సంజీవరెడ్డి, సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహ్మద్ అహ్మద్‌జానీ, శేఖర్, సత్యం, అనంత్‌రెడ్డి, చేవెళ్ల స్వామి, ఎండీ రఫీక్, రాంరెడ్డి, సుధాకర్‌గౌడ్, విఘ్నేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదాం
రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య

షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 06) : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజాపా బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకొని సత్తా చాటేందుకు సిద్ధంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు దొడల వెంకటేష్ యాదవ్ అధ్యక్షతన పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అందె బాబయ్య మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదులో బూత్ కమిటీ అధ్యక్షులు, కో అధ్యక్షులు పాల్గొని అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలన్నారు. అనంతరం కక్కునూరి వెంకటేష్ గుప్త మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదు కోసం 8800002024 నెంబరుకు మిస్ కాల్ ఇస్తే సభ్యత్వం నమోదు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం

సమావేశంలో మాట్లాడుతున్న అందె బాబయ్య

లో బీజేపీ సభ్యత్వ కమిటీ జిల్లా కన్వీనర్, ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకుడు ఎన్కనోళ్ల వెంకటేష్, ఇసునాతి శ్రీనివాస్, శంకర్ నాయక్, లష్కర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి, బూత్ కమిటీ అధ్యక్షులు, పాల్గొన్నారు.

కారోబార్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి
-రాష్ట్ర అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్

ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయితీ కారోబార్ అండ్ సిబ్బంది అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్

చిక్కడపల్లి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయితీ కారోబార్ అండ్ సిబ్బందికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా సాదుల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా వంగ రవీందర్, కార్యదర్శిగా పండి స్వామి తదితరులు ఎన్నికైన వారిలో ఉన్నారు. అనంతరం సాదుల శ్రీకాంత్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెటిఆర్ తమ జీవితాలను 51 జీవో ద్వారా నాశనం చేశారని, ఆ పార్టీ అరాచక పాలనకు ప్రజలు విసిగెత్తి కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై నమ్మకం ఉందని ప్రగాఢంగా విశ్వసిస్తున్నామన్నారు.

శ్రీభాష్యం శ్రావణ్‌కుమార్‌కు ఉత్తమ అధ్యాపక పురస్కారం

చిక్కడపల్లి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: తెలంగాణ బ్రాహ్మణ సేవాసంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ సురభీ వాణి హాజరై చిక్కడపల్లి న్యూఎరా కళాశాల అధినేత, ప్రముఖ విద్యావేత్త భాష్యం శ్రావణ్‌కుమార్‌లను సత్కరించి అభినందించారు. టిబిఎస్ఎస్ అధ్యక్షుడు సురేశ్‌చందర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వేముగంటి కిషన్‌రావు, ఆధ్యాత్మిక రచయిత, ప్రవచనకర్త బ్రహ్మశ్రీ డాక్టర్ జి.శివప్రసాద్, బ్రాహ్మణ వసతి గృహ ట్రస్ట్ అధ్యక్షుడు మంత్రి రామారావు, హైకోర్టు న్యాయవాది జొన్నలగడ్డ వీరభద్రరావు, తెలంగాణ బ్రాహ్మణ సేవాసంస్థ అధ్యక్షుడు కె.సురేశ్‌చందర్‌రావు, 'వార్త' తెలుగుజాతీయ దినపత్రిక అసోసియేట్ ఎడిటర్ ఆకెళ్ళ వెంకట వరప్రసాద్, లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ చైర్మన్ గుండమరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అన్నారు. శ్రావణ్‌కుమార్ న్యూఎరా కళాశాల ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మంచి విద్యను అందించడంతో పాటు ఆధ్యాత్మిక విలువలు పెంచేందుకు కృషిచేస్తున్నారని వక్తలు అభినందించారు.

రాధాకృష్ణన్ జీవితం విద్యార్థులకు ఆదర్శం

సైఫాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: ఉపాధ్యాయుడు సమాజానికి మార్గదర్శకమని, విద్యార్థుల భవిష్యత్ తరగతి గదిలో నిర్ణయమౌవుతుందని పలువురు వక్తలు తెలిపారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం విద్యార్థులకు ఆదర్శమని, ఆ మహనీయుడిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని వక్తలు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు హిందీ ప్రచార సభ హైదరాబాద్, లయన్స్ క్లబ్ ఈస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా సభ కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాది జె.వెంకటరామ్, గౌరవ అతిథిగా నరసింహారెడ్డి, విశిష్ట అతిథులుగా లయన్స్ కబ్ల్ హైదరాబాద్ ఈస్ట్ అధ్యక్షురాలు విభాభారతి, జోనల్ చైర్మన్ అనంతకృష్ణా, హిందీ ప్రచారసభ హైదరాబాద్ పరీక్షా సంచాలకులు ప్రొఫెసర్ సురేషపురీ, సంచాలక సమితి సభ్యులు విజయా వాగ్మేడే, తెలంగాణ హిందీ ప్రచార సభ అధ్యక్షుడుకె.రామచందర్,కార్యదర్శి ఎ.కె.రాజు,కన్వీనర్ కృతికాంత్ భారతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సత్కరించారు.

అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని ఉరి తీయాలి

అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న మహిళలు

సైఫాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: కొమరం భీం ఆదివాసీ జిల్లా, జైనూర్‌లో ఆదివాసీ బిడ్డపై అత్యాచారానికి పాల్పడిన షేక్ మఖ్దూమ్ అనే కిరాతకుడిని ఉరి తీయాలని డిమాండ్ చేస్తూ అనేక మంది మహిళా మోర్చా కార్యకర్తలు శుక్రవారం ట్యాంక్ బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనేక మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా అధ్యక్షురాలు అనంతలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు భద్రతలేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. జైనూర్‌లో ఒక ఆదివాసీ బిడ్డపై అచ్యారానికి పాల్పడి, హింసించిన సంఘటన ఆమెను గాంధీ ఆసుపత్రిలో కొన ఊపిరితో చేర్పించేంతవరకు తెలియరాలేదంటే రాష్ట్రంలో మహిళలకు భద్రత ఎంత మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చునని చెప్పారు. గడిచిన ఎన్నికల్లో మహిళలకు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన సిఎం రేవంత్‌రెడ్డి హామీలను అమలు చేయకపోగా మహిళలకు భద్రత కల్పించడంలో ఘోరంగా విఫలం చెందారని తక్షణమే ఆయన గద్దె దిగాలని ఆమె డిమాండ్ చేశారు. కలకతా సంఘటన మరుకముందే ఆదివాసీ మహిళపై ఇంతటి అకృత్యానికి పాల్పడిన నిందితుడిని ఉరి తీయాలని ఆమె కోరారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణేష్‌లనే పూజించాలి

వివేకానందనగర్ వార్డు కార్యాలయంలో మట్టి గణపతిలను అందజేస్తున్న కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్.

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ కాపాడేందుకు, వినాయక చవితి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని మేడ్చల్ అర్బన్ జిల్లా బిజేపి సెక్రటరీ పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం వివేకానంగనర్ కాలనీలోని శ్రీకనకదుర్గ, నల్లపోచమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో స్థానికులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ బీజేపి ప్రధాన కార్యదర్శి బొంతు హరికృష్ణ, ఆలయ అర్చకులు శరత్, గంగాధర్, శ్రీనువాస్ గోపి, రవి, రజిత, లక్ష్మీ, అనురాధ, ధనలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

గౌలిదొడ్డి గురుకుల కళాశాలను సందర్శించిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు
-విద్యార్థులు రోడ్డు మీదకు వచ్చి ధర్నా చేసే స్థితికి తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం : మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

విద్యార్థులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు

గచ్చిబౌలి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త
దేశంలోనే కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ గురుకుల పాఠశాలలను అత్యుత్తమంగా తీర్చిదిద్దారని, కానీ నేడు గురుకుల కళాశాలల విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్డు మీదకు వచ్చి ధర్నా చేసే స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలంగాణ మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి అన్నారు. గౌలిదొడ్డిలోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం తొలగించడంపై విద్యార్థులు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. పాత ఫ్యాకల్టీని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గౌలిదొడ్డి గురుకుల బాలురు, బాలికల కళాశాలల్లో విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు బిఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. శుక్రవారం గౌలిదొడ్డి గురుకుల కళాశాలకు వచ్చిన బిఆర్ఎస్ మాజీ మంత్రులు జగదీష్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, బిఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు చంటి క్రాంతికిరణ్, బాల్క సుమన్, గువ్వల బాలరాజులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రెండు కళాశాలల్లో పనిచేస్తున్న సబ్జెక్ట్ టూ అసోసియేట్స్ 16 మందిని విద్యా సంవత్సరం మధ్యలో ప్రభుత్వం తొలగించిందన్నారు. దీని కారణంగా తమ చదువులపై తీవ్ర ప్రభావం పడుతుందని, విద్యా సంవత్సరం మధ్యలో కొత్త ప్యాకల్టీ కారణంగా తాము ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ విషయమై మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గురుకుల కళాశాలలను ప్రైవేటు కళాశాలకు దీటుగా తీర్చిదిద్దారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యార్థులు ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో ఒక్కో ఇటుక పేర్చి నట్టు గురుకుల కళాశాలలను ఉత్తమంగా తీర్చిదిద్దామని, నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో అత్యుత్తమ వసతులు కల్పించామన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ఓపెన్ మార్కెట్‌లో ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి కాంట్రాక్టు పద్ధతిలో రిక్రూట్ చేసుకున్నట్లు తెలిపారు. కానీ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉత్తమ విద్యను దూరం చేయాలనే అలోచనతో విద్యా సంవత్సరం మధ్యలో ఫ్యాకల్టీలను తొలగించారని వాపోయారు. విద్యార్థులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని తెలిపారు. కాగా తొలగించిన 16మంది కాంట్రాక్టు ఫ్యాకల్టీలలో 13మందిని తిరిగి తీసుకుంటున్నట్లు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయని ప్రిన్సిపాల్ చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గెల్లు శ్రీనివాస్, శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు

గణేష్ మండపాన్ని కూల్చిన జిహెచ్ఎంసి అధికారులు

పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త
ఎంఎన్‌రెడ్డి కాలనీ ఫేస్ 1లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని జిహెచ్ఎంసి అధికారులు కూల్చివేశారు. ఈ విషయమై కాలనీ అధ్యక్షులు సంపత్‌గౌడ్ జిహెచ్ఎంసి అధికారులను సంప్రదించగా బుధవారం సాయంత్రం ఎన్ఎంరెడ్డి కాలనీలో కూరగాయల మార్కెట్ జరిగిందని చెత్త తీయడానికి జిహెచ్ఎంసి నుండి ఎలాంటి సిబ్బంది రాలేదని, జిహెచ్ఎంసి వారు గురువారం ఉదయం వచ్చారని, గురువారం ఉదయం వచ్చిన తర్వాత చెత్త తీయడంలో జాప్యం జరిగిందని, గురువారం రాత్రి 2 గంటలకు జెసిబి వచ్చి చెత్త తీస్తున్న సందర్భంగా ఇట్టి సంఘటన జరిగిందని తెలియజేశారు. కానీ కాలనీవాసులు చెప్పిన విషయం ఏమనగా గణపతి మండపం కింద ఉన్న చెత్తను తీయమని అధికారులను అడిగినందుకే ఇలాంటి దుస్సహాసానికి పాల్పడ్డారని, తెలియజేశారు. ఇట్టి దుస్సహాసానికి పాల్పడిన జిహెచ్ఎంసి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ విషయమై 100కు ఫోన్ చేయగా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి పోలీసులు వచ్చి ఫిర్యాదు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారని కాలనీ అధ్యక్షులు సంపత్ గౌడ్, కాలనీ వాసులు తెలియజేశారు.

పోచారంలో కబ్జాకు పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

చిక్కడపల్లి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: రాష్ట్రంలో మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ గాయత్రి గుడి పక్కన ఎఫ్‌టిఎల్‌లో ఉన్న మిరాలకుంట చెరువును కబ్జాకు గురిచేసిన పోచారం మున్సిపల్ చైర్మన్ వి.కొండల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఎన్.శేఖర్‌లను వెంటనే అరెస్టు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని పోచారం మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ బాలగౌని వెంకటేశ్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బతుకమ్మఘాట్ పేరుతో సుమారు వెయ్యి నుంచి రెండు వేల గజాల వరకు చెరువులో మట్టినింపి చెరువు ఆనవాలు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క చుట్టు భారీ నిర్మాణాలు చేపట్టి మిగిలి ఉన్న మిరాలకుంట మాయమవుతున్నా ప్రభుత్వ అధికారులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరించారని విమర్శించారు. పలుమార్లుమట్టి తొలగించాలని నోటీసులు జారీ చేసినా స్పందించలేదని, గతంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇదే విషయంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌లకు ఫిర్యాదు చేశారన్నారు.

గణేష్ ఉత్సవాలను విజయవంతంగా జరుపుకోవాలి

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త : గణేష్ పండుగ పర్వదినాలను కలిసికట్టుగా జరుపుకుంటూ ఉత్సవాలను విజయవంతంగా జరుపుకోవాలని కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. శుక్రవారం శ్రీవివేకానందనగర్ ఆవార్డు కార్యాలయంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని భక్తులకు స్థానికులకు అందజేశారు. హైదరాబాద్ నగరంలో ప్రతి పండుగ ఉత్సవాలను కులమతాలకు అతీతంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని గణపతి నవరాత్రి ఉత్సవాలను కూడా విజయవంతంగా నిర్వహించుకునేందుకు ఒకరికొకరు సహరించుకువాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ కోఆర్డినేటర్ వీరారెడ్డి, జ్ఞానేశ్వర్, వివేకానందనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బొల్లు శ్రీనువాస్ రావు, విజయ్‌గౌడ్, బ్రహ్మం, కమల్, రవిందర్‌రెడ్డి, లక్ష్మీ, అమ్ములు, ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ శిఖరం జిట్టా బాలక్రిష్ణారెడ్డి
-తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ముషీరాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:
ఉద్యమ శిఖరం జిట్టా బాలక్రిష్ణారెడ్డి మరణం యావత్ తెలంగాణ సమాజానికి తీరని లోటని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం యువజన సమాఖ్య సంఘాల అధ్యక్షులు జిట్టా బాలక్రిష్ణారెడ్డి మృతి చెందటం పట్ల తెలంగాణ న్యాయవాదులు విచారం వ్యక్తం చేశారు.బాలక్రిష్ణారెడ్డికిని వాళులర్పించిన అనంతరం గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో అవిశ్రాంతం పోరాడిన సహచర ఉద్యమకారుడు జిట్టా బాల క్రిష్ణారెడ్డి అకాల మరణం ఎంతో బాధాకరమన్నారు.

పర్యావరణ హితం కోసం మట్టి గణపతులను పూజించాలి : ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్

మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న తలసాని

సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త
పర్యావరణ హితం కోసం మట్టి గణపతులను పూజించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం వెస్ట్ మారెడ్ పల్లిలోని తన కార్యాలయం వద్ద మట్టి గణపతి ప్రతిమలను పంపణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హానికరమైన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌లతో చేసిన విగ్రహాల వలన నిమజ్జనం చేసిన నీటి వనరులు కలుషితమయ్యే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నార్త్‌జోన్ డివ్యూటీ మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, నాయకులు కూతురు నర్సింహా, కట్ట బలరాం తదితరులు పాల్గొన్నారు.

గంగయ్య బస్తీలో పర్యటించిన ఎమ్మెల్యే గణేష్

బస్తీలో వర్యటిస్తూ బస్తీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్

సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త
సికింద్రాబాద్ కంటోన్మెంట్ వార్డ్ 7 గంగయ్య బస్తీలో శుక్రవారం ఎమ్మెల్యే గణేష్ పర్యటించారు. అక్కడి ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నాలా సమస్యను అక్కడి ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. బస్తీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. జంగయ్య బస్తీ పాఠశాల వద్ద యువకులు గంజాయి తాగుతున్నారని, మారెనకట్ వ్యర్థాలని ఓపెన్ నాలాలో పడేస్తున్నారని ప్రజలు ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి యుద్ధ ప్రాతిపదికన సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జులైస్ సంతోస్, శ్రీను, సాయి కుమార్, సుధీర్ కుమార్,పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ముషీరాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:
గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లో ఉన్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సొసైటీ నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో సొసైటీ అధ్యక్షులు మామిడి సోమయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇళ్ల స్థలాల సమస్యపై చర్చించి, తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉందని, గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్లు ఇస్తామని చెబుతూనే ఇవ్వకుండా మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి ఇళ్ల స్థలాల సమస్యను తీసుకురావటం, దీనిపై చర్చించటం జరిగిందని, ముఖ్యమంత్రి కూడా అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. 2008లో ఏర్పడిన మన సొసైటీ సభ్యులందరికీ త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంట్ల స్థలాలు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, గజ్జెల వీరేశం, భాస్కర్‌రెడ్డి, మహిళా సభ్యులు పి.నాగవాణి, శాంతి, జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆనంచిన్ని వెంకటేశ్వరరావు, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే.కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి
-మట్టి విగ్రహాలను పూజించాలి
-నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే

అత్తాపూర్ సెప్టెంబర్6,ప్రభాతవార్త : గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతవారణంలో ఘనంగా జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ కూడా పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను పూజించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ పరిధిలోని పత్తికుంటలో వినాయక నిమజ్జనానికి చేపడుతున్న ఏర్పాట్లును డిసి రవి కుమార్,సిఐ కాస్ట్రో,వివిధ పార్టీల నేతలతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....గణేష్ మండపల నిర్వాహకులు అధికారుల సూచనలు పాటిస్తూ వారికి సహకరించాలని భక్తి శ్రద్ధలతో ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు.గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుంగా కులమతాలకతీతంగా వేడుకలను నిర్వహించుకోవాలని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోరని దయానంద,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీధర్,పంబల రాజు,కెన్ని వేణు,తదితరులు పాల్గొన్నారు.

కమలానగర్ విజయ గణపతికి ప్రాణప్రతిష్ట
-31 అడుగుల విగ్రహానికి శిల్పి రాజేంద్రన్ రూపకల్పన
-స్వామివారికి వచ్చిన కానుకలు వరద బాధితులకు అందజేస్తామన్న నిర్వాహకులు

గణపతి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు,

ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: చైతన్యపురి కమలనగర్‌లోని విజయ గణపతి విగ్రహానికి శుక్రవారం శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్ కంటిపాపను అమర్చి ప్రాణ ప్రతిష్ట చేశారు. శ్రీమణికంఠ అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా వినాయక చవితి సందర్భంగా భారీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ సంవత్సరం 31 అడుగుల భారీ మట్టి విజయగణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 9 రోజులపాటు ఉదయం, సాయంత్రం స్వామివారి మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని శ్రీమణికంఠ అయ్యప్ప భక్త సమాజం చైర్మన్ తులసి శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 14వ తేదీన శివపార్వతి శాంతి కళ్యాణ మహోత్సవం, 15వ తేదీన నిమజ్జనం సందర్భంగా 51 కిలోల కర్పూరంతో మహా మంగళహారతి నిర్వహిస్తామని తెలిపారు. నవరాత్రుల సందర్భంగా భక్తుల నుంచి వచ్చే కానుకలను పూర్తిగా భారి వర్షాల కారణంగా నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేస్తామన్నారు. నగరంలో ఖైరతాబాద్ తర్వాత అత్యంత భారీ విగ్రహం కమలనగర్‌లో ఏర్పాటు చేస్తుండడంతో రాష్ట్రానికి చెందిన పలువురు న్యాయమూర్తులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్, కోచైర్మన్ బాబురావు, ప్రధానకార్యదర్శి నాగేంద్రకుమార్, సలహాదారులు పి.విశ్వనాథరాజు, కృష్ణమూర్తి, పి.సిద్ధార్థ, క్రాంతికుమార్, పిఎల్.రాంప్రసాద్, జగదీష్, ప్రసాద్, బి.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఐటి రంగంలో సాఫ్ట్‌వేర్ కంపెనీల మోసాలను ప్రభుత్వం అరికట్టాలి
-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ డిమాండ్

సైఫాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:
హైదరాబాద్ దేశంలోని ఆనేక నగరాలతోపాటు సాఫ్ట్‌వేర్ రంగంలో గుర్తింపు పొందిన కేంద్రంగా నిలబడిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ చెప్పారు. ఇటీవల కాలంలో సాఫ్టవేర్ ఉద్యోగులను అన్యాయంగా తొలగించడం లేకపోతే లే ఆఫ్ చేయడం సర్వసా ధారణమయ్యిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రంగంలో ఆనేక విధాలుగా పుట్టుకొస్తున్న స్టార్టప్ కంపెనీలు ఏలాంటి నియమ నిబంధనలు లేకుండా ఉద్యోగులను తొల గించడం దుర్మార్గమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. కరోనా కాలంలో మొదలై నేటి వరకు ఆదే బాటన ఈ కంపెనీలు సాఫ్టవేర్ ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచే స్తూ ఉద్యోగాలకు భరోసా లేకుండా చేస్తున్నాయని, గత ఏడాది లక్షన్నర మంది ఉద్యోగులను తొలగించినట్లుగా లెక్కలు ఉన్నాయని, మళ్ళి ఈ ఏడాది మరో 30 వేల మం ది ఉద్యోగులను లే ఆఫ్ రూపంలో ఉద్యోగాల నుంచి తొల గించినట్లు తెలుస్తున్నదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో అత్యంత ప్రధానమైన నగరంగా ఐటి రంగంతోపాటు క్రీడా రంగంగంలోనూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్‌లో ప్రధాన పాత్ర పోషించాలని చేస్తున్న కృషికి అనుకూలంగా ఉన్నట్లు కనిపించడంలేదని ఆరోపించ

పెసరు పంటను పరిశీలిస్తున్న ఏడిఏ స్వరూప

వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఏడిఏ

ధారూర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి దెబ్బతిన్న పెసరు పంటను వికారాబాద్ డివిజన్ ఏడిఏ స్వరూప పరిశీలించారు. శుక్రవారం మండల పరిధిలోని గురుదొట్ల గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కురుస్తున్న వర్షానికి పంటలో నీరు నిల్వ ఉండకుండా కాలువల ద్వారా బయటికి పంపించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంజీవ్ రాథోడ్ మల్లేషం గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్

తలకొండపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త గవర్నర్‌ను కలిసిన ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మను రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలిశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి రాష్ట్ర గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ నూతనంగా బియామకమైన సందర్భంగా రాజ్‌భవన్‌లో పుష్పగుచ్ఛం ఇచ్చి కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌తో కమిషన్ చైర్మన్ గోలిశ్రీని వాస్‌రెడ్డి మాట్లాడుతూ తన నియామకం అయినప్పటినుంచి జరిగిన పనుల గురించి ఆయనతో వివరించారు. ఈ సందర్భంగా వారితో రాజ్యాంగ బద్ధంగా నిర్వర్తించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

మాజీ ఉపసర్పంచ్ సొంత నిధులతో వీధి దీపాలు

తలకొండపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ జెల్లెల శ్రీశైలం యాదవ్ గత బోనాలపండుగ సందర్భంగా వీధి దీపాలకు 10,000 వేల రూపాయల ఆర్థిక సాయం చేసి గ్రామంలో వీధిదీపాలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవుని పడకల్ తాజా మాజీ సర్పంచ్ కాడమోను శ్రీశైలం మాజీ మాజీ మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పడకల్ ఎంపిటిసి జోగు రమేష్ మరియు మాజీ వార్డు సభ్యులు గురిగల రమేష్ కా ంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్ల తిరుపతిగౌడ్ ఎండి బషీర్ జోగు రామచంద్రయ్య జల్లెల నారాయణ బూరిగళ్ల నరసింహా బర్ల చెన్నయ్య గుమ్మడి మల్లేష్ జన్య నరసింహా శివగల లింగం చెవిటి మహేష్ నకన మోని అంజయ్య గ్రామపంచాయతీ సిబ్బంది కురుపయ్య వెంకటేష్ గురియాల కరుణాకర్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

రాంపూర్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతం

తలకొండపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఉప్పల చారిటబుల్ ట్రస్టు మరియు కానినేని హాస్పిటల్ మరియు లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి సౌజన్యంతో రాంపూర్ గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం వర్షాకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో శుక్రవారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి శ్రీ ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 243 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల భారీన పడకుండా వారికి మందులు అందజేసి తగ్గుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ మాజీ ఎంపిపి నిర్మల శ్రీశైలంగౌడ్ గ్రామ మాజీ ఎంపిటిసి యాదయ్య జ్యోతయ్య మాజీ సర్పంచ్ యాదయ్య మాజీ టెంపుల్ చైర్మన్ శ్రీశైలం యాదవ్ జనయ్య మనోహర్ ఆంజనేయులు ఆంజనేయులు రాఘవేందర్‌గౌడ్ యాదయ్య సుధాకర్ శేఖర్ కుమార్ బోదాసు నరసింహా సుభద్ర వీరన్న పల్లి ఆనంద్ శివ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కూన శ్రీనివాసులుపై ఎంపిడివో ఫిర్యాదు

తలకొండపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

వెల్జాల్ గ్రామంలో ఆర్‌అండ్‌బి రోడ్‌పైకి 6ఫీట్లు మందుకు జరిగిమెట్లు పెట్టుకున్న కూన శ్రీనివాసులుపై తలకొండపల్లి ఎంపిడివో వెల్జాల్ గ్రామ స్పెషల్ ఆపీసర్‌కు కాంప్లేంట్ ఇచ్చిన గ్రామ యవకులు పుల్జాల విష్ణు వద్దే సాయి దుబ్బ నరేష్ పులిజాల సుల్తాన్ వద్దే రాజు వాడ్యాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ కూన శ్రీనివాసులపై సత్వరమే నోటిస్ ఇచ్చి చర్యలు తీసుకుంటామని గ్రామ యువకులకు హామీ ఇవ్వడం జరిగింది.

గ్రాండ్ షాప్సీ మేళాగా ఫ్లిప్ కార్ట్‌షాపింగ్

భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న అత్యంత విలువైన ప్లాట్ ఫారమ్ ఫ్లిప్ కార్ట్ షాపింగ్ వాతావరణాన్ని గ్రాండ్ షాప్సీ మేళాగా ప్రారంభిస్తూ పండుగ సంబరాలకు సన్నద్ధమవుతోంది. సెప్టెంబర్ 1 నుంచి 8 వరకు నడిచే ఈ అమ్మకాలు చేయనున్నది.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మాగ్రామం మీదుగా హైటెన్షన్ లైన్ వేయొద్దు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతి

కేశంపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త కేశంపేట మండల పరిధిలోని పొమాల్‌పల్లి గ్రామ సమీపం నుంచి 765 కేవిఏ హైటెన్షన్ విద్యుత్ లైన్ నిర్మాణం ఆపాలంటూ పోమాల్ పల్లి గ్రామస్తులు శుక్రవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతి పత్రం అందించారు. షాద్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను గ్రామస్తులు కలిశారు. మహేశ్వరం నుంచి జడ్చర్ల వరకు నిర్మిస్తున్న 765 కెవిఏహై టెన్షన్ విద్యుత్ లైన్ మార్కింగ్ మార్చాలని కోరారు.మొదట మార్కింగ్ ఇచ్చిన విదంగానే విద్యుత్ లైన్ నిర్మాణం చేపట్టాలని కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య యాదవ్ మాజీ ఉపసర్పంచ్ అనుమగల రమేష్ పూజారి పనిద్ర ముత్యాలరెడ్డి కర్ణకోట శ్రీనివాసులు భూపాల్‌రెడ్డి అంజయ్య మస్తాన్ ఎల్లయ్య బండ కృష్ణ మల్లయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

ఎస్సై రాజ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న ఏసిపి రంగస్వామి

కేశంపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త భక్తిశ్రద్ధలతో అనందోత్సవాలతో మహాగణపతి విజ్ఞేషునికి పూజలు అందించాలని ఏసిపి రంగస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిఎస్‌వై గార్డెన్‌లో కేశంపేట ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో మహాగణపతి మండపాలను ఏర్పాటుచేసే నిర్వాహకులచే కేశంపేట ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి వినాయక మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ మండపాలు నిర్వహించేందుకు నిర్వాహకులు పర్మిషన్ ఖచ్చితంగా తీసుకోవాలని మండపాల దగ్గర మండప నిర్వాహకులు ఒకరు ఉండాలని మద్యం సేవించి కాని దూమపానం సేవించి కానీ ధూమపానం సేవించి గాని మండపాల వద్ద ఇబ్బంది కలిగే విధంగా అసాంఘిక కార్యక్రమాలను చేయకూడదని ఎవరైనా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ తహసీల్దార్ ఆజం అలీ ఎంపిడివో రవిచంద్ర కుమార్‌రెడ్డి విద్యుత్ ఏఈ ఈశ్వర్ ఎంపివో కిష్టయ్య పంచాయతీ రాజ్ ఏఈ నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే సభ్యత్వం కొరకు గడపగడపకు వెళ్లాల్సిందే

ప్రతి పోలింగ్ బూత్ 300 సభ్యత్వం తగ్గకుండా చేయాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూర్ విష్ణువర్ధన్‌రెడ్డి

సభ్యత్వం నమోదు చేస్తున్న బీజేపీ నాయకులు

కొత్తూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :

కొత్తూర్ మండలం కేంద్రం, మున్సిపాలిటీలోని స్థానిక పేరప్‌స్పోర్ట్‌లో బీజేపీ సభ్యత్వం సన్నాహక సమావేశం మున్సిపాలిటీ అధ్యక్షులు నాగరాజుచారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూర్ విష్ణువర్ధన్‌రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీ మల్లారెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నందకిషోర్, పార్లమెంట్ కో=కన్వీనర్ అమ్మాపూర్ నర్సింహాగౌడ్ తదితరులు ఉన్నారు.ఈసందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ....బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి పోలింగ్ బూత్‌లలో మూడు వందలకు తగ్గకుండా చేసినప్పుడే మనం విజయం సాధిస్తామన్నారు. గతంలో కంటే సభ్యత్వం ఇప్పుడు ఎక్కువ చేసి రాష్ట్ర పార్టీకి ఇద్దామన్నారు. అలాగే వచ్చేవి స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వం చేసినట్లు ఉంటుంది ప్రజలను కలిసినట్లు ఉంటుందన్నారు. ఈ నాలుగు నెలలు ప్రజల్లోనే ఉండి స్థానిక సంస్థల్లో గెలవాలన్నారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ మండల అధ్యక్షులు మంగలి రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు బావాండ్ల మాణిక్యం, గణేష్, అత్తాపురం మహేందర్‌రెడ్డి, రణదీర్‌గౌడ్, అంబటి శ్రీశైలం, శివలింగం, నర్సింలు, రవినాయక్, మండలంలోని వివిధ గ్రామాల పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు ఉన్నారు.

108లో వాహనంలో ప్రసవం... తల్లీబిడ్డా క్షేమం

కోట్‌పల్లి, సెప్టెంబరు 06,ప్రభాతవార్త; కోట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన గర్భవతి భారతికి శుక్రవారం నాడు ఉదయం పురిటి నొప్పులు రాగనే వెంటనే స్థానికులు 108కి ఫోన్ చేశారు దింతో అక్కడికి చేరుకున్న 108, వాహనంలో తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువ అవ్వడంతో అంబులెన్స్‌లో నే డెలవరీ చేశారు. డాక్టర్ వినయ్ సూ చన లు పాటించడంతో భారతి పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. డెలవరీ విజయవం తంగా నిర్వహించినందుకు సిబ్బంది మోహన్ బాలరాజ్‌ను కుటుంబ సభ్యులు, స్థాని కులు అభినందించారు.

అంబులెన్స్‌లోనే ఆడ బిడ్డకు జన్మనిచ్చిన భారతి

ఘనంగా శ్రీకృష్ణ నామ సంకీర్తనా మహోత్సవం

షాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త : షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూడ సమీపంలో గల శ్రీకృష్ణ మందిరంలో శుక్రవారం శ్రీకృష్ణ నామ సంకీర్తన మహోత్సవం ఆలయ చైర్మెన్ తాళ్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారికి అభిషేకం యజ్ఞం, డోలారోహణము, పూర్ణాహుతి కార్యక్రమం వేద పండితులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టడానికి యువకులు పోటీ పడ్డారు.

నీటి సంపులో పడి బాలుడు మృతి

యాలాల సెప్టెంబరు 6,ప్రభాతవార్త : నీటి సంపులో పడి ఓ బాలుడు మృతి చెందాడు.ఈ సంఘటన యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని దౌలాపూర్ రగామంలో శుక్రవారం చోటు చేసుకుంది.యాలాల ఎస్ఐ.శంకర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.దౌలాపూర్ గ్రామానికి చెందిన వడ్డె వెంకటయ్య,మల్లమ్మలకు చెందిన శివకుమార్(11) అనే బాలుడు గురువారం ఉదయం తన మిత్రులతో కలిసి గ్రామ పంచాయతీ భవనం వద్ద ఆడుకుంటున్నారు.అక్కడే ఉన్న నీటి సంపు తెరిచి ఉండడంతో ప్రమాదవశాత్తు ఆ బాలుడు సంపులో పడిపోయాడు.తోటి పిల్లలు భయపడి పారిపోయారు. విషయాన్ని మృతుని సోదరి తల్లిదండ్రులకు తెలుపగా అప్పటికే ఆ బాలుడు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా ఆ బాలుడు తల్లిదండ్రుల చేతుల్లోనే తుది శ్వాస విడిచాడని తెలిపారు.మృతి చెందిన ఆ బాలుడు స్థానిక ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు.కన్న తల్లిదండ్రుల చేతుల్లో బాలుడు తుదిశ్వాస విడవడంతో కన్నీరు మున్నీరయ్యారు.దీంతో దౌలాపూర్‌లో విషాద ఛాయలు అలు ముకున్నాయి.అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మృతుని కుటీంభికుల ఇళ్లు కూలిపోయింది.గ్రామస్తుల, పంచాయతీ కార్యదర్శిల అనుమతితోవెంకటయ్య కుటుంబం గ్రామ పంచాయతీలో తల దాచుకున్నారు.పంచాయతీ భవనం ముందు ఉన్న నీటి సంపు తెరిచి ఉండడంతో సంపులో పడి బాలుడు మృతి చెందాడు.ఓ పక్క భారీ వర్షాలు ఉన్న ఇంటిని నేలమట్ట చేయగా,మరో పక్క తలదాచుకున్న భవనం ముందు ఉన్న నీటి సంపులో కన్న కొడుకు పడి చనిపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

పల్లె ప్రకృతివనాన్ని పరిశీలించిన ఎంపిడిఓ

వనంపల్లి పల్లె ప్రకృతివనాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ ప్రవీన్‌కుమార్

జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 06,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వనంపల్లి పల్లె ప్రకృతివనాన్ని శుక్రవారం ఎంపిడిఓ ప్రవీన్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్బన్ క్రెడిట్ అనే కార్యక్రమంలో భాగంగ 2019సంవత్సరం నుంచి 2024సంవత్సరం వరకు నాటిన మొక్కల వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం ఉన్న మొక్కలు, వాటి జాతి వివరాలను సేకరించినట్లు ఆయన తెలిపారు. అలాగె గ్రామాల్లో ఎప్పటి కప్పుడు పారిశుద్య కార్యక్రమాలు చేపట్టి ప్రజలు రోగాల బారిన పడకుండ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టేంట్లు లక్ష్మారెడ్డి, దేవోజి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్

భోజన శాలలో వంటలను పరిశీలిస్తున్న తహసీల్దారు జగదీశ్వర్

జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 06,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్‌లో గల గురుకుల పాఠశాలను తహసీల్దారు జగదీశ్వర్ శుక్రవారం అకస్మితంగ తనిఖి చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న బోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ద్వార అందిస్తున్న మెను వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోజనాన్ని అందించాలని ఆయన సూచించారు. అనంతరం పాఠశాల రికార్డులను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్లన విద్యార్థులకు వ్యాదులు ప్రబలకుండ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్నానపు గదులు, మరుదొడ్లు, పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపర చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్, తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏసు

సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏసు

కోట్‌పల్లి, సెప్టెంబరు 06,ప్రభాతవార్త; సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదని కోట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏసు అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సభాపతి వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్‌కుమార్ ఆదేశానుసారం మేరకు కొత్తపల్లి గ్రామానికి చెందిన బేగరి శ్రీకాంత్, మంజూరైన చెక్కు రూ, 58,500, రూపాయాల చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో అంజయ్య, అశోక్, వెంకట్, రాజు, రవి, మణిక్యరావు, పాల్‌రాజు పాల్గొన్నారు,

మట్టి వినాయకులను నిలుపుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం...

- విద్యాల పాఠశాలలో మట్టి వినాయకుడిని ప్రతిష్టించిన విద్యార్థులు

షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త) : ఫరూఖ్‌నగర్ మండలం విద్యాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ మన మందరి బాధ్యత అని తెలియజేసే విధంగా శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో బంకమట్టితో స్వతహాగా తయారు చేసిన మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల రవి మాట్లాడుతూ... ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన వినాయకుల ప్రతిమలను ప్రతిష్టించడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, అందువల్లే తమ పాఠశాల విద్యార్థులకు పర్యావరణం పై అవగాహన పెంచేందుకే మట్టి వినాయకుడి ప్రతిమను తయారు చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఇదేవిధంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం మంచిదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.కల్పన, వెంకటరమణ, మల్లికార్జున శర్మ, మల్లేష్, విద్యార్థినివిద్యార్థులు, పాఠశాలసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై వేణుగోపాల్ గౌడ్

హుండీలో నగదు చోరీ

ధారూర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త భవాని మాత ఆలయంలో హుండీ చోరికి గురైన సంఘటన మండల పరిదిలోని నాగారం గ్రామంలో శుక్రవార ంచోటు చేసుకుంది. స్థానికులు నిర్వాహకుల తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ సమీపంలో ఉన్న తుల్జా భవాని ఆలయంలో హుండీలో నగదును ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఇందుకుసంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ శివారులో ఉన్న తుల్జా భవాని ఆలయ నిర్వాహకులు ఎప్పిటి మాదిగిగా ఆలయంలో శుక్రవారం ఉదయం పూజలు చేయడానికి వచ్చి చూడగా ఆలయం గేటు తాళం విరిగిపోయి ఉంది. దీంతో వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ ఆలయానికి వచ్చి పరిసరాలు పరిశీలించారు. గేటు తాళంలోపాటు హుండీకు వేసిన తాళాన్ని సైతం విరగగొట్టి అందులో ఉన్న నగదును తీసుకెళ్లినట్లు గుర్తించారు. స్థానికులు ఎవరైనా ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారా లేక మరేవరైనా చోరికి ప్రతయ్నించారా అనే విషయం తెలాల్సి ఉందని ఎస్ఐ తెలిపారు.

రాజకీయాల్లో అజాత శత్రువు

అలుపెరుగని రాజకీయ యోధుడు ముసిలయ్య

ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్‌రెడ్డి

నర్సప్పగూడలో దివంగత మాజీ సర్పంచ్ గోవింద్ ముసిలయ్యకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి తదితరులు

నందిగామ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త అపర మేధావి రాజకీయ దురంధరుడు మాట తప్పనిమడమతిప్పని వ్యక్తిత్వం సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన అపర చాణక్యుడిగా అలుపెరుగని రాజకీయ యోధుడుగా దివంగత మాజీ సర్పంచ్ గోవిందు ముసిలయ్య పేరు గడించారని మహబూనగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాజీ జెడ్పిచైర్మన్ ఈట గణేష్ పలువురు రాజకీయ ప్రముఖులు ముసిలయ్య సేవలను కొనియాడారు. శుక్రవారం నందిగామ మండలం నర్సప్పగూడలో మాజీ సర్పంచ్ గోవింద్ ముసిలయ్య పదవ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్‌గా ఎంపిటిసిగా ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీ యమన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద్ అశోక్ గోవింద్ యాదయ్య గోవింద్ గోవింద్ శేఖర్ ఎం విఠల్ జి.అశోక్ సుదర్శన్ గౌడ్ మెన్డే కృష్ణ బి దేవేందర్ యాదవ్ బుగ్గని గూడ రాజు భూపాల్ కాట్నాశ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాయం

కాకునూరు గ్రామంలో మృతుడు శివలింగం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు

కేశంపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామానికి చెందిన పల్లె శివలింగం శుక్రవారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాకునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పల్లె శివలింగం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు 10,000 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిడి మల్లారెడ్డి జట్టూరి నాగిరెడ్డి తైద పర్వతాలు కోడూరు శ్రీశైలం కోరి నారాయణ కోడూరు రాములు పంది లింగం తాళ్ల నరసింహగౌడ్ తులసి రాములు ఏదిరే మల్లేష్ కోడూరు నరసింహా గోపని భీమయ్య ధన్నె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామానికి సేవ చేయడంలో ఆనందం

ఆనంద్ మరియు బాలిశ్వర్

కేశంపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పుట్టి పెరిగిన మా పల్లెకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరేదాంట్లో ఉండదని అన్నారు. ఆ పల్లె కొండారెడ్డి పల్లికి చెందిన అన్నదమ్ములు పల్లె ఆనంద్‌కుమార్ బాలిశ్వర్ నవరాత్రులను ఎంతో భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో గణనాధుని ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని గ్రామంలో గణనాధుని ప్రతిష్ట చేసే 8 మండపాలకు సౌండ్ స్పీకర్స్ అందించారు. పల్లె బ్రదర్స్ వీటితోపాటు గ్రామంలోని కొన్ని మండపాలకు వినాయకులను ఇప్పించడం కొన్ని మండపాలకు చెందారుపంలో డబ్బులు ఇచ్చి గ్రామంలో ఉత్సవాలు కోలాహలంగా అంగరంగ వైభవంగా జరుపుకొని ఆ గణనాధున్ని భక్తిశ్రద్ధలతో ప్రార్థించి గ్రామ గ్రామస్తులు సుభిక్షంగా సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించాలని ఇంటి భక్తి కార్యక్రమాల్లో యువత ముందుండాలని యువతను ప్రోత్సహించడం జరిగిందని వారన్నారు.ఈ కార్యక్రమంలో పల్లెబ్రదర్స్ పల్లె ఆనంద్ కుమార్ పల్లె బాలిశ్వర్ సూరం శ్రీనివాస్ శివకుమార్ పామ్ విజేందర్‌రెడ్డి ఈటమోని బాలరాజు మల్లేష్‌గౌడ్ ఉడిత్యాల వెంకటేష్ బండమల్లేష్ యాదవ్ గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

పదవులు కాదు ప్రజా శ్రేయస్సేముఖ్యం

రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్

కడ్తాల్, సెప్టెంబరు 06 ప్రభాతవార్త : మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 3 వేల చొప్పున మొత్తం రూ. 12 వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, పట్టణ కేంద్రంలో ఇటీవల మరణించిన సూధ యాదమ్మ, గొంగళ్ళ వెంకటమ్మ, తల్లోజు బాలాచారి, కుక్కల నర్సింహా, కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి ఏ ఆపద వచ్చినా మేమున్నామని వారిలో మనోధైర్యాన్ని నింపి వారికి విద్య, వైద్య, ఆరోగ్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలలో తనవంతు కృషి ఉంటుందని భరోసానిచ్చారు. ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాములుయాదవ్, కాటోజు రాఘవచారి, జనార్ధన్‌చారి, శేఖర్, నేత తల్లోజు యాదయ్య, క్యామ వెంకటేష్, క్యామ వెంకటయ్య, టిల్లుచారి, విక్రమ్‌చారి, మోగిళ్ళ చెన్నయ్య, ఎర్రోళ్ల యాదయ్య, విహెచ్‌పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి కంబాల పరమేష్, కందికంటి శివగౌడ్, దుడ్డు నాగరాజు, కేశని బాలకృష్ణ, సోను, పోతగల్ల మురళి, అంజి, కేశని మహేష్, గూడపు ప్రశాంత్, మహిళలు, యువకులు, నాయకులు, పెద్దలు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్

కడ్తాల్, సెప్టెంబరు 06 ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య, భీముడు, జ్యోతి, ఉత్తమ ఉపాధ్యాయులుగా శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఎన్నిక కావడం జరిగింది. వీరితో పాటు ముగ్గురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయులు ఎన్నిక సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని దశరథ్‌నాయక్ మాట్లాడుతూ మనిషి జీవితంలో విద్య ఎంతో ముఖ్యమని ఒక సాధారణ మనిషిని ఉన్నత స్థాయిలో నిలబెట్టేది విద్య ఒక్కటే అని విద్యార్థినీ, విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు చెప్పినట్లుగా విని జ్ఞానం సంపాదించాలని మంచి స్థాయిలో ఉండి తల్లిదండ్రులకు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఎంతో జ్ఞానం ఉన్న ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా ఎన్నిక కాబడతారు. వారికి అపారమైన జ్ఞానం ఉంటుంది. విద్యార్థులు వారి సూచనలను సలహాలను పాటించి విద్యార్థులు నేర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, మాజీ ఎంపిటిసి లచ్చిరాం నాయక్, మాజీ సర్పంచ్‌లు హరిచంద్‌నాయక్, యాదయ్య, సులోచన సాయిలు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మంగళపల్లి నరసింహ, మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, తెలంగాణ ఉద్యమకారుడు లక్ష్మణాచారి, మాజీ వార్డు సభ్యులు రాంచంద్రయ్య, నాయకులు కృష్ణ, అంజి, రాఘవేందర్, వెంకటేష్, గణేష్, జంగయ్య, మహేష్, సేవ్య, అంజి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ మట్టి వినాయకులనే పూజించాలి

-హెచ్‌ఎండీఏ ద్వారా మట్టి ప్రతిమల పంపిణీ

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: పర్యావరణానికి పరిరక్షణకు ప్రతిఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్టించాలని పోచారం సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షులు-కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాదరావు కోరారు. సంస్కృతి టౌన్‌షిప్‌లో శుక్రవారం ఆయన కాలనీవాసులకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. హెచ్‌ఎండీఏ ద్వారా మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా సరఫరా చేయగా స్థానిక కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు చేతుల మీదుగా అందజేశారు. శనివారం జరిగే వినాయకచవితికి అందరూ మట్టి వినాయకులను ప్రతిష్టించి భక్తితో పూజలు చేయాలని ఆయన సూచించారు. పీఓపీతో తయారు చేసిన వి గ్రహాలలో రసాయన పదార్థాలు, హని చేసే రంగులు మిళితమై ఉంటాయని విగ్రహాల నిమజ్జనంతో చెరువు, కుంటలు, కాలువల్లో నీటి కాలుష్యం కల్గుతుందని ఆయన పేర్కొన్నారు.

మట్టి గణపతులను ప్రతిష్టించాలి

మట్టి గణపథులను పంపిణీ చేస్తున్న చైర్మెన్

షాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :
వినాయక చవితిని పురస్కరించుకుని షాబాద్ మండల కేంద్రంలో హూప్ ఫౌండేషన్ చైర్మెన్, రాష్ట్ర హాకీ అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో హూప్ ఫౌండేషన్ సభ్యులు మల్లిఖార్జున్, సుధీర్, ఆశోక్, గోవర్ధన్‌రెడ్డి, రఘునందన్‌గౌడ్, శ్రీనివాస్, రాములు, కరుణాకర్, అడ్డు, బస్వరాజ్ పాల్గొన్నారు.

ఫామ్‌హౌస్ నిర్వహకులకు సీఐ హెచ్చరికలు

యాజామానులకు నోటీసులు జారీ

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సైదులు

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: ఫామ్‌హౌస్‌లో చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం రిసార్ట్స్, ఫామ్‌హౌస్, గెస్ట్‌హౌస్ నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. ఈమేరకు పబ్లిక్ సేఫ్టీ చట్టం ప్రకారంఫాంహౌస్‌ల యాజమానులకు నోటీసులు జారీ చేశారు. కార్య క్రమాలు నిర్వహించాలంటే సంబంధిత శాఖల అధికారుల అనుమతి తీసుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈసమావేశంలో ఎస్‌ఐలు శేఖర్, శ్రీకాంత్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనంతో కూడిన గణేష్ చతుర్థి వేడుకలు

భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నప్లాస్టిక్ పైపులు ఫిట్టింగ్‌ల కంపెనీ ట్రూప్లోబైహిండ్‌వేర్ ఈ సంవత్సరం పచ్చదనంతో కూడిన గణేష్ చతుర్థి వేడుకలను ప్రోత్సహిస్తోంది. విత్తనాలు పొదిగిన మట్టితో తయారు చేసిన పర్యావరణ అనుకూల గణేష్ విగ్రహాలను కంపెనీ పంపిణీ చేస్తోంది.

గణేష్ మండపాల కొరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

డీజెలకు ఎలాంటి అనుమతులు లేవు ధారూర్ సీఐ భీమ్‌కుమార్

కోట్‌పల్లి, సెప్టెంబరు 06,ప్రభాతవార్త; భద్రత బందోబస్తు కొరకే గణేష్ మండపాల కొరకు పోలీసులు రూపొందించిన పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోని పోలీసులకు సహకరించాలని ధారూర్ సీఐ భీమ్‌కుమార్ అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బుగ్గాపూర్ గ్రామం లోని ఫంక్షన్‌హల్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామాల మండల పాల యువకులు సమావేశం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించి ఆన్‌లైన్ అప్లికేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపంనకు సబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిదన్నారు. ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు అధికారులకు సులువుగా ఉంటుందన్నారు. ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్‌కు ఎటువంటి రుసుము లేదన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహకులు గణేష్ విగ్రహల ఏర్పాటు సమాచారం ఆన్‌లైన్‌లో పొందుపరిచి పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. గణేష్ మండపాలకు ఎలాంటి డీజెలకు అనుమతులు లేవని ఏవరైన డీజెలు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గణేష్ మండపం ఏర్పాటు చేసే సమయంలో షార్ట్ సర్కిట్ జరగకుండా మంచి నాణ్యత గల వైర్‌ను ఉపయోగించి పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. గణేష్ మండపాల నిర్వహకులు వారి మండపాల కమిటీ వివరాలు మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లు ఇవ్వాలన్నారు. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వహకులు తప్పని సరిగా తమ మండపాలలో పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీసు అధికారులు తనఖీ వచ్చిన్నప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారన్నారు. మండపాలల్లో ఏదైనా అనుమానస్పదంగా బ్యాగులు ,ప్లాస్టిక్ సంచులు వస్తువులు లేదా వ్యక్తులు కనిపించిన్నట్లుయితే తక్షణమే డయల్ 100, గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అయన పేర్కోన్నారు, ఈకార్యక్రమంలో స్థానిక ఎస్సై స్రవంతి, పోలీసు సిబ్బంది, వివిధ గ్రామాల మండపాల యువకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గోన్నారు,

శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో గురుపూజోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ మమతాబాయి, ఎంఇఓ వసంతకుమారి,పాల్గొన్న ఉపాధ్యాయులు తదితరులు

ఘనంగా గురుపూజోత్సవం

శామీర్‌పేట, సెప్టెంబరు 6, ప్రభాతవార్త

శామీర్‌పేట, మూడుచింతలపల్లి రెండు మండలాలకు సంబంధించి ఉత్తమ ఉపాధ్యాయులను శామీర్‌పేట ఎంపిడిఓ మమతాబాయి, శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల విద్యా అధికారి జె.వసంతకుమారి పాల్గొని సన్మానించి మెమెంటోలను అందజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయంతిని పురస్కరించుకుని శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలకు చెందిన మండల, జిల్లా స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను వారు సన్మానించి అభినందించారు. శామీర్‌పేట మండలంలో 12మంది ఉత్తమ ఉపాధ్యాయులను, మూడుచింతలపల్లి మండలంలో 5మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానించి మెమెంటోలను అందజేశారు. అదే విధంగ జిల్లా స్థాయిలో ఎంపికైన 4మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి అభినందించారు. ఎంపిడిఓ మమతాబాయి, ఎంఇఓ వసంతకుమారిలు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ప్రాముఖ్యత ఉందని, విద్యార్థుల భవిషత్ ఉపాధ్యాయులపైనే ఉంటుందని బావి భారత పౌరులుగా ఉత్తమ విద్యార్థులుగా రాణించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రెండు మండలాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపుల్లో పోలీసుల తనిఖీలు

గుట్కా, లిక్కర్ అమ్మకాలపై పోలీసుల సీరియస్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 06) : షాద్‌నగర్ పట్టణంలోని పలు కాలనీలలో పోలీసులు ప్రత్యేక బృందాల ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫరూఖ్‌నగర్ శ్రీనివాస కాలనీలోని పలు కిరాణ షాపులలో పోలీసులు తనిఖీలు నిర్వహించి, గుట్కా, లిక్కర్ నిల్వలపై ఆరా తీశారు. కొన్ని చోట్ల రిటైల్ విక్రయాలలో భాగంగా విక్రయిస్తున్న గుట్కాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వినాయక చవితి సందర్భంగా పోలీసులు ముందస్తు తనిఖీలు చేపట్టారు.

ముందస్తుగా వినాయక చవితి వేడుకలు

వినాయకుడికి పూజలు చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 06) : షాద్‌నగర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో ముందుస్తుగా శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన మండపంలో వినాయకుని ప్రతిమను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డిజీఎం రమణారెడ్డి, ఏజీఎం వెంకట్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు చిత్రపు మాధవి, మాగంటి నేత్ర, ప్రైమరీ వైస్ ప్రిన్సిపల్ ఢిల్లీ సంధ్యారాణి, ప్రీ ప్రైమరీ వైస్ ప్రిన్సిపల్ తోట అనసూయ, ఏఓ గాడిళ్ల శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లి బిడ్డల ఆరోగ్య రక్షణే లక్ష్యం, ఐసిడిఎస్ సిడిపీఓ ప్రవీణ

సమావేశంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీఓ ప్రవీణ,

కోట్‌పల్లి, సెప్టెంబరు 06,ప్రభాతవార్త; తల్లి బిడ్డల ఆరోగ్య రక్షణే లక్ష్యం అని ఐసిడిఎస్ సిడిపీఓ ప్రవీణ అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ. పోషక లోపాలను నివారించి తల్లి బిడ్డల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. పోషకాహారంపై గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు. బరువు తక్కువ పిల్లలు పోషకాహార లోపం గల పిల్లలను గుర్తించి ఆకలి పరీక్షలు చేపట్టడం జరిగిందన్నారు. మన చూట్టు పరిసరాల్లో లభించే పండ్లు కూరగాయాలు చిరుధాన్యాల్లో పుష్టికరమైన పోషకాలు ఉంటాయని అమె వివరించారు. నెల నెల పిల్లల బరువు ఎత్తు కొలతలు చేయించాలని అమె పేర్కోన్నారు, ఈకార్యక్రమంలో వైద్యాధికారి శివశంకర్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ధనలక్ష్మి, ఫార్మలాజిస్ట్ రాజేశ్వర్, ఏఎన్‌యం అపర్ణ, ఆశా వర్కర్లు బాలింతలు, గర్భిణీలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు,

మీ ఇంటిని పండగ కోసం సిద్ధం చేయండి

మీ ఇంటిని అమేజాన్ ఇన్‌హోం షాపింగ్ అనందకరమైన బొనాంజ హోమ్ షాపింగ్ స్ప్రేతో పండుగ కళ తీసుకురండి. దీనిలో భాగంగా ఈ నెల4వ తేదీనుంచి 8వ తేదీవరకు విస్తృత శ్రేణి ఉత్పత్తులపై అనగా డాష్ బోరోసిల్ ఫిలిప్స్ క్యూబో స్కాచ్ బ్రైట్ స్ట్రాస్ ఇంకా ఎన్నో ప్రముఖ బ్రాండ్స్ నుంచి హోమ్ కిచెన్ అవుట్ డోర్స్ వంటి వాటిపై ఉత్తేజభరితమైన డీల్స్ ఉంటాయి.

పొన్నాల్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డిని కలిసి ప్రభుత్వం పొన్నాల్ గ్రామాన్ని యధావిధిగా శామీర్‌పే మండలంలోనే కొనసాగించాలని కోరిన దృశ్యం

డిసిసి అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డిని కలిసిన పొన్నాల్ గ్రామ నాయకులు

శామీర్‌పేట, సెప్టెంబరు 6, ప్రభాతవార్త

పొన్నాల్ గ్రామాన్ని మూడుచింతలపల్లి మండలంలో విలీనం చేయవద్దని, శామీర్‌పేట మండలంలోనే యధావిధిగా పొన్నాల్ గ్రామాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిని కలిశారు. శుక్రవారం ఉదయం శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డిని కలిసి పొన్నాల్ గ్రామాన్ని మూడుచింతలపల్లి మండలంలో విలీనం చేస్తున్నట్లు జోరుగా ప్రచారం చేస్తున్నారని దీన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు వారు తెలిపారు. పొన్నాల్ గ్రామంలో అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసుకుని చర్చించి, గ్రామసభను ఏర్పాటు చేసుకుని మూడుచింతలపల్లి మండలం వద్దని, శామీర్‌పేట మండలంలోనే పొన్నాల్‌ను కొనసాగించాలని తీర్మాణం చేసి అన్ని పార్టీలకు తెలియజేస్తామన్నారు. దీనికి స్పందించిన డిసిసి అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డికి డిఎల్‌పిఓ సాంబిరెడ్డితో ఫోన్‌లో మాట్లాడి పొన్నాల్ గ్రామాన్ని ఎట్టిపరిస్థితిలోనూ శామీర్‌పేట మండలంలోనే యధావిధిగా కొనసాగించాలని, మూడుచింతలపల్లి మండలంలో కలపవద్దని, పొన్నాల్ గ్రామానికి దూరం అవుతుందని ఇబ్బందులు ఏర్పడుతాయని అన్నారు. డిఎల్‌పిఓతో మాట్లాడినట్లు గ్రామనాయకులకు హరివర్ధన్‌రెడ్డి వివరించారు. డిసిసి అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డిని కలిసిన వారిలో పొన్నాల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పి.నిరంజన్, శామీర్‌పేట మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం.అమరేందర్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బి.నర్సింగ్‌రావుగౌడ్‌లతో పాటు పొన్నాల్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచు కావలి శంకర్,బిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు రాయ మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు బత్తిని పాండుగౌడ్, చేతిరెడ్డి బుచ్చిరెడ్డి, బైరి వినీత్‌లు పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షునిగా సంగెం శ్రీకాంత్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 06) : బీజేపీ పార్టీ ఫరూఖ్‌నగర్ మండల ఎస్సీ మోర్చ అధ్యక్షునిగా దూసకల్ గ్రామానికి చెందిన సంగెం శ్రీకాంత్‌ను బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు దొడల వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడిని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సంగెం శ్రీకాంత్ మాట్లాడుతూ నాపైన నమ్మకంతో పార్టీ ఇచ్చిన ఈ బాధ్యతకు పూర్తి న్యాయం చేస్తానని, ఎస్సీ మోర్చను మండలంలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. తనకు సహకరించిన పార్టీ నేతలు శ్రీవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గుప్త, యెంకనోళ్ల వెంకటేష్, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, విఠ్యాల నర్సింహలకు కృతజ్ఞతలు తెలిపారు.

లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

కొడంగల్,సెప్టెంబర్ 6ప్రభాతవార్త

కొడంగల్ లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.శుక్రవారం స్థానిక శ్రీమహదేవుని ఆలయ ఆవరణలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మురారి వశిష్ట,పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,మున్సిపల్ వైస్ చైర్మెన్ ఉషారాజేందర్‌లు పట్టణవాసులకు మట్టి వినాయకుడి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మట్టి విగ్రహాలనే పూజిదా ం.. పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడి విగ్రహాలనే పూజించాలని అన్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు లోకూర్తి జయతీర్థాచారి,మాజీ జడ్పీటీసీ ఏన్గుల భాస్కర్,కేవీ.రాజేందర్, దామోదర్‌రెడ్డి,శ్రీనివాస్‌గౌడ్,భీమరాజ్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాలకు అనుమతులు తప్పకుండ తీసుకోవాలి : ఎస్ఐ

పూడూరు,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త : వినాయక చవిత సందర్భంగా గ్రామాల్లో ప్రతిష్టించే వినాయక మండపాలకు అనుమతులు తప్పకుండ తీసుకోవాలని ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి సూచించారు.వినాయక చవితి సందర్భంగా శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్‌లో వినాయక మండపాల నిర్వాహకులకు అవగామన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజెలకు అనుమతులు లేవని,మండపాలలో విద్యుత్తు సౌకర్యంకోసం సంబంధిత అధికారులతో అనుమతులు తీసుకోవాలన్నారు.మండపాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని,రాత్రి సమయంలో 10గంటలలోపు మైకులను బందు చేయాలని వివరించారు.నిమజ్జనం స్థలం,వాహన వివరాలు ముందుగానే వివరించాలన్నారు. మండపాలలో రాత్రిపూట నిర్వాహకులు ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సురేందర్,వివిధ గ్రామాల నాయకులు హరీశ్వర్‌రెడ్డి,అబ్బాస్‌ఖాన్, సుధాకర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి,కృష్ణ, తిరుమలరెడ్డి,అజీంపటేల్,తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్లు డ్రైనేజ్ పనులను ప్రారంభించిన చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

నూతన పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

ఆదిభట్ల సెప్టెంబర్6,ప్రభాతవార్త : ఆదిభట్ల మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి నిరంజన్ రెడ్డి సిసి రోడ్డు అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు.ఆదిభట్ల మున్సిపాలిటీలోని 1వ వార్డులో దాదాపు 11 లక్షల వ్యయంతో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ పనులను కొబ్బరికాయ కొట్టి స్వాగతించారు.ఈ సందర్భంగా చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ...నియోజకవర్గంలోనే ఆదిభట్ల మున్సిపాలిటీ ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు సాయి శక్తులకు కృషి చేస్తానని అన్నారు.గతంతో పోల్చుకుంటే ఇప్పుడు పనులు త్వరగా జరుగుతున్నాయని వీటికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ,ఏఈ వీరాంజనేయులు,కో ఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్,స్థానిక కౌన్సిలర్ నల్లపోలు లావణ్య పాండురంగారెడ్డి,మాజీ సర్పంచ్ భూపతి గల్లారాజు,సాయిబాబా గౌడ్,రజినీకాంత్ గౌడ్,జమ్మ శ్రీశైలం,గజ్జల నరసింహా,మహేందర్,గ్రామస్తులు,యువకులు కాలనీ వాసులు ,తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో ఆర్మీ సైకిల్ ర్యాలీకి ఘన స్వాగతం

యాచారం మండల కేంద్రంలో మాట్లాడుతున్న కొప్పు భాష

యాచారం సెప్టెంబర్6,ప్రభాతవార్త : జమ్ము కాశ్మీర్ సియాచిన్ నుండి దక్షిణ భారతదేశం చివరి పాయింట్ అయినా ఇందిరా పాయింట్ వరకు దేశపు ఆర్మీ సైకిల్ ర్యాలీ మేజర్ రావత్ మేజర్ అబిజిత్ సింగ్ గోవింద రావు వాళ్లు టీమ్ 46 మంది వచ్చే సందర్భంలో యాచారంలో పెద్ద ఎత్తున స్వాగత కార్యక్రమానికి బిజెపి ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష ఏర్పాటు చేశారు.ర్యాలీలో జడ్పిహెచ్ఎస్ యాచారం స్కూల్,పుడమీ స్కూల్, జోవీయల్ స్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయులు,స్థానిక యువత పాల్గొని భారీగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కొప్పు భాష మాట్లాడుతూ....దేశం ,ధర్మం గురించి మీ తల్లిదండ్రుల గురించి మీరందరూ భాగ చదవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేజర్ రావత్ ,ఎస్సైలు మధు కుమార్,సత్యనారాయణ,సిబ్బంది,బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ గోరికర్ రమేష్,గొల్లపల్లి శ్రీధర్ గౌడ్,సంతోష గుప్తా,తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో జోరుగా గణనాథుల విగ్రహాల విక్రయాలు

యాచారం మండల కేంద్రంలో జోరుగా గణనాథుని విక్రయాల దృశ్యం

యాచారం సెప్టెంబరు6,ప్రభాతవార్త : యాచారం మండల కేంద్రంలోని వివిధ దుకాణాలలో గణనాథుని విగ్రహమూర్తుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.శుక్రవారం శ్రీ రాజరాజేశ్వరి దుకాణంలో ప్రొప్రైటర్ శ్రావణ్ కుమార్ గణనాథుని మూర్తి విగ్రహాలలో తక్కువ ధరలకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.చిన్న గణపతులను డైవేటు చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని లాభాపెక్ష లేకుండా ఆధ్యాత్మిక చింతలతో విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రత్యేక విగ్రహమూర్తుల విక్రయాలలో అభివృద్ధి జరుగుతుందని ప్రజల్లో నూతన ఉత్సాహం పెంపొందుతుందని పేర్కొన్నారు.

దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

-ఎంఐఎం తాలూకా అధ్యక్షులు గుల్షన్

విలేకరుల సమావేశంలో మాట్ల